
రాజశ్రీ
ప్రొడక్షన్స్ వారి



సతీ అనసూయ

డైరెక్షన్ · కె. బి. నాగభూషణం

BAKTHA

తారాగణం

రేలంగి	—	సుఖానంద్
గుమ్మడి	—	అత్రి
కె. వి. యస్. శర్మ	—	కౌశికుడు
అమర్ నాద్	—	శివుడు
ముక్కామల	—	శివానందుడు
కాంతారావు	—	విష్ణువు
శేషగిరి	—	బ్రహ్మ
పద్మనాభం	—	నారదుడు
రాజనాల	—	ఇంద్రుడు
ఏ. వి. సుబ్బారావు	—	మాండవ్యముని
యస్. రాజన్ రాజు	—	మన్మధుడు
అంజలీదేవి	—	అనసూయ
జమున	—	నర్మద
సూర్యకళ	—	పార్వతి
మోహన	—	లక్ష్మి
సత్యవతి	—	సరస్వతి
సి. వరలక్ష్మి	—	దుబ్బక్క
చంద్రకుమారి	—	గంగ
రాగిణి	—	రంభ
శుచలకుమారి	—	రతి

గెష్టు ఆర్టిస్టు:- యన్. టి. రామారావు

మాటలు	—	సముద్రాల (జూనియర్)
పాటలు	—	సముద్రాల జూనియర్ కొసరాజు రాఘవయ్య
సంగీతం	—	ఘంటసాల
నృత్యం	—	పసుమర్తి కృష్ణమూర్తి

నేపథ్య గాయకులు

ఘంటసాల, మాధవపెద్ది, యం. యస్. రామారావు, రాఘవులు,
సుశీల, పి. లీల, జిక్కి, యం. యల్, వసంతకుమారి

★ సతీ అనసూయ ★

కథా సంగ్రహము

భారతీయ సంస్కృతికి సాధ్వీమణుల జీవితగాథలే ఆయువుపట్టులు. పతివ్రతలనగానే సీతా, సావిత్రీ, అనసూయ జ్ఞాపకం వస్తారు.

అనసూయ అత్రిమహర్షి భార్య. సాటిలేని మహాపతివ్రత.

ఒకనాడు కైలాసంలో పతిసేవచేసే పార్వతిని పరిహసించి అనసూయే మహాపతివ్రత అన్నాడు నారదమహర్షి. అంబకు కోపంవచ్చి అనసూయను అవమానించబోయి తానే అవమానంపాలై తిరిగివచ్చింది.

మానవుల పాపాలతో కలుషితయై బాధపడే గంగాదేవి ఆకాశవాణి ఉపదేశం మేరకు త్రిలోకమాతలైన సరస్వతీ, లక్ష్మి, పార్వతులను పాపవిమోచనం చేయమని ప్రార్థించింది. వారిచేతకాలేదు. నారదుడు కనుపించి అనసూయను ఆశ్రయించమన్నాడు. అనసూయ అనుగ్రహం వలన గంగాదేవికి పాపవిమోచనం కలిగింది. ఆవార్త తెలియగానే త్రిమాతలు అసూయపడి అనసూయమీద కత్తికట్టారు.

అత్రిమహర్షి నివాసమైన చిత్రకూటంలో శివానందుడనే ఒక చండశాసనుడున్నాడు. పూజార్హుడు పరమాత్మ ఒక్కడేనని అతని మతం. అనసూయ పతిని దైవస్వరూపుడుగా పూజిస్తున్నదని, విని, ఆమెను దండించబోయి తానే భంగపడి ఆమెను సాధించటానికి కంకణం కట్టుకున్నాడు.

శివానందుని కొడుకు సుఖానందుడు. నర్మద అనే ఒక యువతిని ప్రేమించాడు. ఆమెకు వైధవ్యయోగం ఉందని శివానందుడు ఆ వివాహానికి అంగీకరించలేదు. ఆమె నిరుత్సాహంతో సశరీరంగా స్వర్గానికి వెళ్లాలని తపస్సుకు బయలుదేరింది. శివానందుడు ఆమెను కలుసుకొని అనసూయను ఆశ్రయించమన్నాడు, అనసూయపై పగసాధించాలని, కాని అనసూయ తన పాతివ్రత్య ప్రభావంతో నర్మదను స్వర్గానికి పంపింది. కలలాగా కనుపించిందేకాని స్వర్గం చిక్కలేదు నర్మదకు. నారదుడామెను తిరిగి అనసూయవద్దకే వెళ్ళమని బోధించాడు. అనసూయ నర్మదకు హితబోధచేసి మరునాడు సూర్యోదయవేళ కనుపించిన పురుషుణ్ణి

పెళ్ళాడి సేవించమని చెప్పింది. త్రిమాతలు అనసూయమీద పగతీర్చుకునే అవకాశం దొరికిందని నర్మదకు ఒక కురూపియైన గ్రుడ్డివాణ్ణి ఎదురుపడేట్టు చేశారు. నర్మద అతణ్ణే పతిగా స్వీకరించింది.

నర్మదకోసం కలలుకంటూన్న సుఖానందుడు ఆమెరాక తెలుసుకుని వెళ్ళి వివాహభిక్ష అర్థించాడు. ఆమె తన శపథం వివరించి మరునాడు సూర్యాస్తమయంవేళ యెదురైన చిన్నదాన్ని పెళ్ళాడమని పంపింది. సుఖానందుడికి ఒక గయ్యాళిగంప యెదురయింది. ఆమెకోరిన హిరణ్యాక్షు వరాలన్నీ యిచ్చి పెళ్ళాడి సుఖానందుడు ఆదర్శపత్నీ సేవకుడైనాడు. కోరి కోరి గ్రుడ్డివాణ్ణి భర్తగా తెచ్చుకున్నందుకు నర్మదను ఆమె చెలులూ లోకమూ నిందించుతారు. ఆ దంపతులను వేళాకోళం పట్టించారు. తట్టుకోలేక అంధుడైన కౌశికుడు తన నేదూరదేశాలకో, తీర్థయాత్రలకో తీసుకువెళ్ళమన్నాడు. భర్తను బండిలో కూచోబెట్టుకుని స్వయంగా లాగుతూ నర్మద తీర్థయాత్రలకు బయలుదేరింది. త్రిమాతలు ఆమెకెదురై నిరుత్సాహపరిచారు. అనసూయ శిష్యురాలైన నర్మద పతియే సతికి పరమదైవమని వారికి వక్కాణించి తన పూనిక వదల్లేదు. హతాశులై త్రిమాతలు వెళ్ళిపోయారు.

ఆడదాని అడుగులకు మడుగులొత్తే సుఖానందునిమీద అలిగి శివానందుడు కొడుకునూ, కోడలిని కొంపలోనుంచి వెళ్ళగొట్టాడు. నర్మదనూ ఉదహరించి ఆ గయ్యాళి తననుకూడా తీర్థయాత్రలకు తీసుకుపొమ్మని మగణ్ణి కోరింది. ఆమెను బండిలో ఎక్కించుకుని ఆ పత్నీ సేవకుడు బయలుదేరాడు దేశాలవెంట. దారిలో ఎద్దు చచ్చిపోయింది. వేరే దారిలేక బండి తానే ఈడ్చుకుంటూ యాత్ర సాగించాడు.

ఎడారిలో పయనించే నర్మద భర్తకు మంచినీళ్ళు తేవాలని వెళ్ళి త్రిమాతల పరీక్షకు ఒక కాలు బలిచేసి మంచినీళ్ళు తీసికొనివస్తూ ఒంటికాలితో నడువలేక అనసూయను స్మరించుకుని పడిపోయింది. అనసూయ పత్నీ ప్రతాపం వలన మళ్లీ కాలువస్తుంది నర్మదకు. త్రిమాతలు తెల్లపోయారు. అప్పటినుంచి ఆమెమీద ప్రత్యక్షయుద్ధానికి సిద్ధమైనారు. పార్వతి సదాశివుని మెడలో ఉన్న నాగరాజును పిలిచి అత్రిమహర్షిని కాటువేసిరమ్మని ఆదేశించింది. ఆ నాగరాజును చూచిన అనసూయ శివుణ్ణి ప్రార్థిస్తుంది. శివానుగ్రహంవల్ల కాలసర్పం పూలమాలగా మారిపోయింది

త్రిమాతలు మళ్ళీ మంత్రాంగం చేశారు. అత్రిమహర్షి సంతానంకోసం ఋష్యమూకంవద్ద తపస్సు చేస్తున్నాడు. భర్తకు దూరంగావున్న అనసూయ వద్దకు మన్మధుణ్ణి పంపించారు అత్రివేషంలో ఆమె శీలాన్ని భంగంచెయ్యామని మన్మధుడు తల్లులమాట కాదనలేక వెళ్ళి అనసూయకు కామోద్దీపన కల్పించి చాలా తర్కించాడు. అనసూయ మోసం తెలుసుకుంది. మన్మధుణ్ణి అంధుడవై పొమ్మని శపించింది.

త్రిశక్తుల ప్రతీకారచింత మరీ బలీయమైంది. ఇంద్రుడుకూడా వారికి తోడైనాడు. చిత్రకూటసీమను క్షామపీడితం చేశాడు. అనసూయ, మాయా అత్రుల కామకలాపం చూచిన శివానందుడు ఇదంతా ఆ పతివ్రతాఫలితం అని, నేరారోపణచేశాడు. ఆమాటలు నమ్మిన ప్రజలు అనసూయ ఆశ్రమంపైన దాడిచేశారు. ఆమెను అవమానించి రాళ్ళు రువ్వారు. అనసూయ తన అవమానాన్ని కడిగివెయ్యమని గంగను ప్రార్థించింది. వర్షంకురిసింది. ప్రజలు తమతప్పుతెలుసుకుని శివానందుడి మీద తిరగపడ్డారు. అత్రిమహర్షి ఆ సమయానికివచ్చి శివానందుని అహంకారాన్ని మహాదేవుడేవచ్చి మాయంచేస్తాడనిచెప్పి పంపించాడు.

శివానందుడు ఆగ్రహంపట్టలేక అనసూయ ఆశ్రమానికి అగ్గిపెడతాడు. అతని కళ్ళుపోయి ముఖం కాలిపోతుంది. అత్రి అనసూయల దయవలన మళ్ళీ అతని రూపూ, చూపూ వచ్చినై. నాటినుండి శివానందుడు వివేకవంతుడై వారికి భక్తుడౌతాడు.

నర్మదా దంపతులు బదరీక్షేత్రం చేరుకున్నారు. ఆకలి బాధకు తాళలేని కౌశికుడు, నర్మదతో కలహించి వెళ్ళుతూ దారిలో తపస్సు చేసుకుంటూన్న మాండవ్యుడనే మహర్షిమీద పడతాడు ఆ ముని కోపించి సూర్యోదయంతో మరణించమని శపించాడు. నర్మద ఆ మునిని ఎన్నోవిధాల శాపం తప్పించమని ప్రార్థించింది. ముని వినలేదు. నర్మదకు కోపంవచ్చి నీతపఃఫలమంతా మసియైపోతుందని మారుశాపం పెట్టింది. సూర్యోదయం కారాదని శపించింది.

వెలుగురాక లోకం గగ్గోలైపోయింది. లోక కళ్యాణంకోసం అత్రి అనసూయలు నర్మదను శాపం వారించమని బోధించారు. సూర్యోదయంతో కౌశికుడు మరణించాడు. అనసూయ తన ప్రభావం వలన కౌశికునికి పున

క్షణ్ణం ప్రసాదిస్తుంది. కౌశికుడు నవకోటిమన్మధుడై నర్మదను సంతోష పెడతాడు.


ఇదంతా కళ్ళారాచూచిన గయ్యాళిగంపకు జ్ఞానోదయమై ఆనాటి నుంచి పతిసేవచేయుటం మొదలుపెట్టింది.

త్రిమాతలు తమ భర్తలే తమకు అద్భుతగులుతున్నారని ఈసారి వారినే అనసూయను పరీక్షించటానికి పంపించారు. అనుచితమని తెలిసి కూడా వారికి జ్ఞానోదయం కావాలని త్రిమూర్తులు అనసూయ ఆశ్రమానికి మునివేషధారులై వచ్చారు.

అనసూయ వారికి స్వాగతంచెప్పి ఆతిథ్యం తీసుకోమని కోరింది. వారు అంగీకరించారు. పీటలమీదకూర్చున్న త్రిమూర్తులునగ్నముగావడ్డన చేయుమని, అది వారివ్రతమని చెప్పారు.

అనసూయ వారివ్రతాన్ని ఎలా చెల్లిస్తుంది? తన ప్రాతివ్రత్యాన్ని ఎలా రక్షించుకుంటుంది? ఆమెను సాధించతలచిన త్రిమాతలు ఏంచేస్తారు?

తె ర మీ ద చూ డం డి



★ పాటలు ★



జయహో జయహో భారతజననీ
జయ జయ జయ జగదేకపావనీ ||జయహో||

యముని గెల్చి పతిప్రాణము నిలిపెను
అమలచరిత్రీ సావిత్రీ
శీలపరీక్షకు చితిలో దూకెను
స్త్రీరత్నము భూపుత్రీ
సతీమతల్లుల సుశీలమేమన
జాతికి మాయని రత్నఖని ||జయహో||

నమ్మిన మగనీ పలుకునకై తా
నమ్ముడు పోయెను చంద్రమతి
ఆదిదేవులను పాపలు చేసీ
ఆడించెను అనసూయాసతి
సతీమతల్లుల సుశీలమే మన
జాతికి మాయని రత్నఖని ||జయహో||

నారదుడు :

జయ జయ దేవహరే
జయ జయ దేవహరే
శ్రితకమలాకుచమండల ధృతకుండల హే !
కలిత లలిత వనమాలా ||జయజయ||
అమల కమల దళలోచనా భవమోచన హే
త్రిభువన భవన నిదానా ||జయజయ||

అనసూయ :

నాతికి నాధుని సేవ - ఏ
నాటికి ముక్తికి త్రోవ ॥
కాంతుని పదముల కడిగిన జలమూ
కాంతల పాలిటి గంగాజలమూ
తీరము లేనీ - సంసారాంబుధి
నారికి పతిసేవ దరిజూపు నావా ||నాతికి||

పతి తినివీడిన శేషాహారమె
అతివకు తరగని మధురామృతము
పతిచరణములే శివచరణములు
సతులకు ప్రత్యక్షదైవమ్ము పతియే ॥నాతికి॥

అనసూయ పద్యము :

నిరతము పార్వతీపతిని నెమ్మదినమ్మి జపింతునేని ఈ
శ్వరసముగా దలంచి పతిపాదయుగమ్ము భజింతునేని - ఏ
మరక పతివ్రతా విహితమార్గమునన్ - జరియింతునేని - స
త్వరమె తొలంగుగాక సురవాహిని పాపచయమ్ము మాయమై.

నర్మద మరియు చెలికత్తెలు :

నర్మద : విరిసె పూపొదలా దరిసె తుమ్మెదలా తారాటలేమె -
చెలులు: నెయ్యాలు కోరుకునే వయ్యారమే లేవయ్యారమే లే-
నర్మద : నుదుట కస్తూరీ నామంబుజారే
చెలులు: తుటారి పైట జారే
నర్మద : కునుకే కనులకూ కరువైపోయె !
చెలులు: బరువైపోయె !
నర్మద : తెలియగరానీ కలలేవో ఓచెలీ
॥విరిసే॥



నర్మద : వేయికన్నులా నామేనిసోరు
చెలులు: కనేరు కోడెకారు
నర్మద : వెడవెడ సిగ్గులెవో విరియగబారు
చెలులు: నడసుడివారు
నర్మద : కనిమదివారు నగియేరే ఓచెలీ ॥విరిసే॥

రంభపాట :

మారుపల్కవదేమిరా - సుకు
మారీ ఒయ్యారీ నిన్నే కోరిచేర ॥మారు॥
ఔర ఈ బిగువేర ఇదినీకుమేరా
ఆరడీసేయగా నేలరా తగునటురా ॥మారు॥

చక్కెరవిలుకాని ఉక్కనమెయిచిక్కి
చిక్కసగమాయె సొక్కిపోయెరా
చెక్కుచెక్కనచేర్చి చక్కెరమో మీర
చుక్కరా! అందాలుచిందు పూరెక్కరా
సొంపెక్కు వలపుకై
పెక్కుమ్రొక్కు ముదమొలయ చెక్కునొక్కి మదికరుగ
నిక్కపు మక్కువ మీరగచేర్చవు
అక్కహా సరిగదా ప్రియమునను ||మారు||

బ్యాగ్రౌండు పాట (కౌశిక్)



ఉదయించునోయీ నీజీవితానా
ఆశాభానుడు ఒక్క
దినానా ||ఉద||

ఉదయించునోయి
బతుకే వెతరా ఇలలోనా
చితికే వేలా శోకానా
||బ్రతుకే||
చీకటి మాసిపోవునులే
నీకూ వెలుగూ దొరకునులేరా
||ఉద||

విరులో గిరులో నీదారీ
ఓరిమి విడువక చనవోయీ ||విరులో||
మదిలో దేవుని నమ్ముమురా
తుదినీ విజయం నీదేలేరా ||ఉద||

అనసూయ :

ఓ జగదాధారా! నీరాకలచే
పావన మాయెను మాగృహమే
ఓ నాగదేవతా! ఓ నాగదేవతా!
నాసేవగొని దయసేయుమయా ||ఓ నాగ||

నీలాలక్ష్మి నారాయణులూ మేలీపూలా పానుపా
భోళాశంకరు నీలగళాన బుసబుసలాడే వేలుపా
ఏవేళను మావెనుకాపై నిలచీ ఏలేచల్లని నాగేంద్రా ||ఓ నాగ||



నీలోవిషము అమృతధారలు
నిండీపొంగుచునుండుగా
చేరినవారికికోరినదేదో దొరకూ
చుండును మెండుగా
నిను జూచినపాపీ చను
పెడదారీ
కేరగకోరును పూజారీ
||ఓ నాగదేవతా||

నర్మద :

సాకి : పతిప్రేమ సుధాస్వాదనమే
పావనగంగాజల పానముకాదా !
స్వామి పవిత్ర పాదార్చనయే
సమస్త దేవతార్చనకాదా !


పాట : పోనేల మధురా పోనేలకాశీ
ఫలమేమి యాత్రలు చేసీ
పరదైవాలతో పనియేలా ?
పతిపదసీమె నా వారణాశీ ||ఇక పోనేల||

పతిసేవించు మంగళయోగమే
పరమానందము సురభోగము
పతి యేచోటసేయు నివాసము
సతికాచోటె భూకైలాసము - సతికి ఆచోటె భూకైలాసమూ
నరనరములలో - నవనాడులలో
నానాధునిరూపము వెలుగా
పరదైవాలతో పనియేల
పతిపదసీమె నావారణాశీ ||ఇక పోనేలమధురా||

తమ ఆరోగ్యమే నాభాగ్యము
తమ ఆయుష్యమే సౌభాగ్యము
జన్మజన్మాల తమ ఇల్లాలినై
జనియించే వరాలే చాలులే జనియించే వరాలే చాలులే
మీగళరవమే మురళీరవము
నాగోప కిశోరులు మీరే
పరదైవాలతో పనియేలా ?
పతిపదసీమె నావారణాశి

॥ఇక పోనేల॥

సుఖానంద్—దుబ్బక్క (డ్యూయెట్ సాంగు)



సుఖా : ఎంతెంత దూరం!
దుబ్బక్క : కోసెడు కోసెడు
దూరం
సుఖా : ఈ సంసారం
అతి నిస్సారం
నాకుమహాభారం -
ఘోరం ॥ఎంతెంత

గతిలేని బేరం గాలి దుమారం
గయ్యాళిగంపతో సంసారం

దుబ్బక్క: నేడీవిచారం - అతిఘోర నేరం
మితిమీరు అపచారం !

సుఖా : హాఁ!......

॥ఎంతెంత॥

ఆఁ! అంటె తిడతావ్ ఊఁ! అంటెకొడతావ్
అయ్యో ఇదేం సతిసేవో !

దుబ్బక్క: ఆనాటిగీటు - ఈనాటిపాటు
నీదే ఈ పొరపాటు

సుఖా : అవును !

॥ఎంతెంత॥

రతీ—మన్మథులపాట : ఆలాపన

రతి : ఓసఖా ఓహోసఖా నీవేడనో
మన్మథ: ఓసఖీ ఓహోసఖీ నీనీడనే
రతి : మనసు నాట్యమాడునోయి
మధువసంత వేళలా ||మన||
మన్మథ: సుఖపధాల తేలితేలి
సోలిపోదమే ||ఓసఖా||
రతి : సోయగమె చింది || సుతారాలవిందై
మనసూ ఊరించు మైమరుపూమందై
మన్మథ: నవనవశోభల
ఊయలలీలా
రతి : యువహృదయం
పులకితమై పొంగి
పోవునోసఖా !
మన్మథ: రావే, వలపు చిలుకా
రతి : లేవే వియోగాలికా
ఆలాపన ||రావే||



బాగ్రాండు పాట :

కదిలింది గంగాభవానీ
కరుణాంతరంగయై కావంగసతినీ ||కదిలింది||
జలజలా గలగలా సాగింది గంగా
వెలవెలా వేలుపులు విన్నబోవంగా
జల్లులై జడివాన చల్లనై భూమాత
ఒళ్ళంత పులకించి వెల్లపారింది ||కదిలింది||
జరజరా బిరబిరా ధరణిపైకురికే
వరదలై ఉప్పొంగి పారింది గంగా
కొరతలూ బాపింది కరువుమాసింది
కూళకు పలువురిలో పరువుమాసింది ||క: ది||
తీరినా కోరికలా మురిపాన
నరజాతిమై మరచి నాట్యమాడింది—

జయహో అనసూయ జయహో సతీ
జయహో అనసూయ జయహో సతీ

బ్యాక్‌గ్రౌండు పాట :

నరుడా వినుమోయి ఓనరుడా
వినుమోయి ఓనరుడా నిజమ్మిది
వినుమోయి ఓనరుడా సెగగొని
చనియేటి పామరుడా పగఫల
మేనాడు బూదేరా
అవమానమెంచి రోసాలు పెంచి అరిగేటి
ఓజడుడా అరిగేటి ఓజడుడా
లోకాలనెల్లా చీకాకుచేసిన
రాకాసులందరును ఇలరాలిపోలేదా!
మానేయరా పరునిల్లూ దహించుట
మసియౌను నీయిల్లూ నిజమ్మిది ॥విను॥
కాలమ్ము మూడికొనిపోవునాడు కాచేది
నిన్నెవడూ? నీవెంట రాడెవడూ
మోసేరు నలుగురు ఆనాటితోనే ముగిసేను
నీకతలూ తీరేను నీవెతలూ
భూనాథులైనా మేధావులైనా ఈభూమె
మజిలీసుమా ॥వినుమోయి ఓనరుడా॥

బ్యాక్‌గ్రౌండు పద్యము :

నడికానల జడివానలలో సుడిగాలుల ఇసుకఎడారులలో
నడిచిచనే చెలిజీవితమే చిరునవ్వుల దాచిన కన్నీరు
ఏగెనురోజులు, దాగెను ఋతువులు ఆగదు సతిలాగేబండి
సాగెను ఎటకో పదాముడిని పతిసౌఖ్యమె కోరుచునుండి
బాసటలేని బ్రతుకున వేసటభారము తలచని తలోదరీ
వేసుకొని పతినీ వెనువెంటా విడిసెను బదరిశిఖరిదరీ

నర్మదపాట :

సాకీ : లోకబాంధవా! నా మొరవిని ఉదయించకోయి—
పాట: చెరిగే నా నుదుటి కుంకుమరేఖలు

విరిసే నవిగో ప్రభాత రేఖలై
లోకపు చీకటి బాపేదేవా!
చీకటి చేయకు నాజీవితమే ॥భాస్కరా॥
శరణని వేడేను నిన్నీచాన
చావుబ్రతుకులా ఆపదలోనా
కానరాకుమా ఈధరపైనా
కనుపించితివా నాతాళిఆన ॥లోక॥
మున్నీరయ్యే నాకన్నీరే ముంచునోయి నీమూర్తినీ
కారుమబ్బులైనా ఊరుపులే క్రమ్మునోయి నీకాంతినీ
ఆగవోయి దినరాజా! ఆగుమా!
దాగుమా! ఆగుమా! దాగుమా!

బ్యాంగ్రౌండు పద్యములు

(1) మహా సతీమణి మాటకు వెరచీమరుగై పోయెను భాస్కరుడూ
మహీవలయమే, మహాంధకారం క్రమ్మడిపోయెను మానవుడూ
అహూ! ఎన్నడీ వేదన తీరునో ఆదిత్యుడు ఉదయించేనో
సహాయ హీనుల హాహాకారం సకలజగాల వినిపించే
(2) తోచెను భానుడు, తొలగెను చీకటి పూచెను సుఖ మీలోకంలో
ఆచెలి అయిదువతనమును భానుడు అస్తమించు నొక నిముసములో
మానవకళ్యాణానికి సాధ్వీ మహాత్యాగమే చేశావా
మహీజనుల సౌభాగ్యానికి నీ మాంగల్యము వెలబోశావా
(3) అంపేనదిగో అశువుహరింపగ, యముడూ తన యమపాశం
కంపించెను భూకాంత శరీరం గర్జించెను ఆకాశం
దూరమాయె సతిముఖసింధూరం ఆరెను ఆశామోహం
క్రూరవిధీ ముగియించెను తనపని కూలెను కౌశిక దేహం

త్రిమూర్తుల పాట : (కొసరాజు రాఘవయ్య)

పా: ఇదేన్యాయమా - ఇదే ధర్మమా
పల్లవి: ఇదే న్యాయమా - ఇదే ధర్మమా
త్రిమూర్తులు: ఈకపటం చాలించరా
పాపం పుణ్యం ఏదోబాబూ
భగవానుడు గమనించురా ॥ఇదేన్యాయమా॥

బ్రహ్మ : ముక్కు మూసుకొని నీటమునిగినా
మోక్షము దగ్గర జేరదురా
ఆత్మశుద్ధియే పూజ్యమైన ఈ
ఆచారమ్ములు వృథగదరా ||పాపం||

శివుడు : నీలోవున్న దేవునిగానక
తీర్థయాత్రలని తిరుగకురా
అహంకారమును చంపుకొనుమురా
సత్యము సర్వము తెలియునురా ||పాపం||

విష్ణువు : మనిషిని మనిషీ అంటరాదనీ
ఆంక్షలు పెట్టుట మానరా
భేదాలకు బలిగాకురా-పెడ
వాదాలతో చెడిపోకురా ||పాపం||



శివుడు : దేశముదోచీ కట్టినమేడల
దేవుడు గాపురముండడుగా
నీతిగ బ్రతికే నిరుపేదలలో
నిత్యము వెల్గుచునుండుగా ||పాపం||

అనసూయ పద్యం:

నాదు పతి దేవుడే మునినాథుడేని
స్వామిపద సేవ మరువని సాధ్వినేని
మము పరీక్షించ వచ్చిన మానివరులు
ఈక్షణమె పసిపాప లయ్యెదరుగాక

అనసూయ జోలపాట :

ఊగే రదిగో ముగ్వురుదేవులు ఉయ్యాలలో పసిపాపలై
ఉయ్యాలలో నా పాపలై
లాలలుపోసీ అలకలుదిద్దీ తిలకము కాటుక తీరిచీ
జోలలుపాడీ జోకొడతాలే చిట్టీ చిన్నీ చిన్నారీ ||ఊగే రదిగో||
బొమ్మలుచేసే తాతయ్యా నే బొమ్మలుచేసియిస్తారా
బొజ్జలోన పదునాలుగు జగములు బ్రోచేదేవరమీరా
బోళాశంకర భక్తవశంకర మా పాపలైనారా ||ఊగే రదిగో||

★ టెక్నిషియన్లు ★

ఛాయాగ్రహణం .. కమల్ ఘోష్
శబ్దగ్రహణం .. ఎ. క్రిష్ణన్, హరినాథ్
కూర్పు .. ఎన్. కె. గోపాల్
కళ .. తోట
స్టిల్సు .. సత్యం (జై హింద్ స్టుడియో)
మేకప్ .. హరిబాబు, భద్రయ్య
దుస్తులు .. వి. యస్. గాంధి
ప్రొడక్షన్ మేనేజరు .. బి. యస్. రావు
అసోసియేట్ డైరెక్టరు .. యం. మల్లిఖార్జునరావు

డైరెక్టరు:
కె. బి. నాగభూషణం

నిర్మాత:
సుందర్‌లాల్ నహతా

అసోసియేట్ నిర్మాత:

టి. అశ్వద్ధనారాయణ

సహాయకులు:

దర్శకత్వం .. సి. ఆర్. మాధవరెడ్డి
కెమేరా .. జె. సత్యనారాయణ, రామచంద్రయ్య, భాస్కరరావు
సౌండు .. పార్థసారధి, మధుసూధనరావు
ఎడిటింగ్ .. సి. హరిరావు
మేకప్ .. ఎన్. నారాయణరావు
దుస్తులు .. బాబూరావు
కళ .. శంకర్
సంగీతం .. సామర్తి